ప్రజల గొంతుక

ప్రజా చర్చ

తెలుగు దినపత్రిక

సమాజం • న్యాయం • అభివృద్ధి | ఎడిటర్ | మొహమ్మద్ అన్వర్

మేడ్చల్- మల్కాజ్‌గిరి : సంపుటి : 10 : సంచిక 173 : మంగళవారం 24 నవంబర్ 2026 : పేజీలు : 8 : ధర : రూ. 1.00

కేసీఆర్ హయాంలోనే నీటి హక్కులు హరించాయి..

బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ రెడ్డి ధ్వజం

బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే తెలంగాణ నీటి హక్కులను కాలరాశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే పల్నాడు వాటర్ గ్రిడ్‌కు బీజం పడిందని, తద్వారా తెలంగాణ నీటి హక్కులు హరించాయని సీఎం ధ్వజమెత్తారు.



మహేశుని లక్ష్మయ్య

హైదరాబాద్, నవంబర్ 23 : మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే తెలంగాణ నీటి హక్కులను కాలరాశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే పల్నాడు వాటర్ గ్రిడ్‌కు బీజం పడిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఏపీకి మంచి మనిషి అని, కానీ తెలంగాణకు ముంచే మనిషి అని ఎద్దేవా చేశారు. నీటి హక్కులను వారే కాపాడినట్లుగా దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పల్నాడు వాటర్ గ్రిడ్ విషయంలో బీఆర్ఎస్ నేతలు తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. పల్నాడు వాటర్ గ్రిడ్‌పై ఆధారాలతో సహా తాము నిరూపిస్తామని స్పష్టం చేశారు. కృష్ణా నీటిని ఎలా తాకట్టుపెట్టారో నిరూపిస్తామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తమ గురించి దుష్ప్రచారం చేస్తున్నాయని దుయ్యబట్టారు. సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నీటి విషయంలో ప్రతిపక్షాల నేతలు అవాస్తవాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్ధాలనే బీఆర్ఎస్ నమ్ముకుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ హక్కులకు శాశ్వత సమాధి కట్టారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు వచ్చేవరకు ఇవే కేటాయింపులు ఉండేలా.. 2020 జనవరిలో శాశ్వత ఒప్పందం చేసుకున్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులకు శాశ్వత సమాధి కట్టారని దుయ్యబట్టారు. ప్రకాశం జిల్లాకు నీటిని తరలించేలా 2022 జగన్ హయాంలో జీఓ తెచ్చారని తెలిపారు. ఈ విషయంపైనా నాడు కేసీఆర్ అభ్యంతరం ఎందుకు తెలపలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులు కోల్పోవడానికి కేసీఆరే కారణమని ఆగ్రహించారు. వాస్తవాలు ఇలా ఉంటే తమపై దుష్ప్రచారమా..? అని ధ్వజమెత్తారు. తమ చిత్తశుద్ధిని మీరు శంకించాల్సిన అవసరం లేదని అన్నారు.

రూ. 1.13 కోట్లతో షాపూర్ నగర్ అభివృద్ధికి

సీసీ రోడ్లు, మరుగు దొడ్ల నిర్మాణం..
శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



షాపూర్ నగర్‌లో రూ.1.13 కోట్లతో సీసీ రోడ్లు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ అభివృద్ధి పనులను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. గాజులరామారం సర్కిల్ పరిధిలోని షాపూర్‌నగర్‌లో ఈ పనులు నాణ్యతతో కూడినవి..భావితరాలకు ఉపయోగకరమైనవిగా ఉంటాయని శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.

- వార్త 8వ, పేజీలో..

భయాందోళనలకు గురికావద్దు..

బాంబు బెదిరింపులపై సీపీ మహేశ్ భగవత్ కీలక ప్రకటన

"హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో బాంబు పేలుళ్ల బెదిరింపులపై సీపీ మహేశ్ భగవత్ కీలక ప్రకటన చేశారు."

హైదరాబాద్, నవంబరు 23: ప్రజాచర్చ)హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో బాంబు పేలుళ్ల బెదిరింపులపై సీపీ మహేశ్ భగవత్ స్పందించారు. ప్రజలందరూ ఎటువంటి భయాందోళనలకు గురి కావద్దని, నగర వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని సీపీ స్పష్టం చేశారు.

'బాంబు బెదిరింపుల అంశంపై భయాందోళనలకు గురికావద్దు. నగర వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాం. కాచిగూడ రైల్వే స్టేషన్, హోటల్ టూరిస్ట్ ప్లాజా వద్ద భద్రతను రెట్టింపు చేశాం. ఇప్పటికే ఈ బెదిరింపుల మెయిల్‌కు సంబంధించి.. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశాం. మెయిల్ ఎక్కడ నుంచి వచ్చింది. ఎవరు పంపించారు. అనే కోణంలో దర్యాప్తు చేపట్టాం. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే.. 112కి కాల్ చేసి సమాచారం ఇవ్వండి' అంటూ సీపీ కోరారు.



విలేకరులు కావలెను



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కేంద్రం నుంచి వెలువడుతున్న తెలుగు దినపత్రికకు న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను. మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల నుంచి వార్తలు సేకరించాలి. మీ ప్రాంత సమస్యలపై అవగాహన, తెలుగులో రాయగలిగితే (టైపు) చాలు.. రాజకీయ పరిజ్ఞానం, సాహిత్య, సాంస్కృతిక రంగాలపై అవగాహన కలిగి ఉండాలి. సీనియర్లకు ప్రాధాన్యత.. ఆసక్తిగల అభ్యర్థులు ఎడిటర్: మొబైల్ నం: 99666 69926లో సంప్రదించండి.

అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి



నిజాంపేట్, నవంబర్ 23 (ప్రజా చర్చ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ లో పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వర రావు, హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు, ప్రగతి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి గారు, బండారి లేఔట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరగాని వాసు తదితరులు పాల్గొన్నారు.

దూలపల్లి కంపెనీలకు న్యాయం చేస్తాం : కూన శ్రీశైలం గౌడ్

దూలపల్లి, నవంబర్23 (ప్రజా చర్చ) జీడిమెట్ల ఫాక్స్ సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలోకి దుల్లపల్లి పారిశ్రామిక వాడలోని సుమారు 80 కంపెనీలను హైడ్రా అధికారులు గుర్తించి, వాటిని తొలగించాలని కంపెనీల యాజమాన్యాలకు సూచించిన నేపథ్యంలో సోమవారం పారిశ్రామిక వాడ ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎఫ్‌టీఎల్ పరిధిని పునఃపరిశీలించి కుదించాలని, కంపెనీలపై తొలగింపు చర్యలు చేపట్టకుండా న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిశ్రామిక వాడలోని కంపెనీలకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కంపెనీలలో సుమారు 2,000 మంది కార్మికులు పనిచేస్తున్నారని, తొలగింపు చర్యలు చేపడితే వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో మాట్లాడి కంపెనీల యాజమాన్యాలకు, కార్మికులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల ఉపాధికి ఇబ్బందులు కలగకుండా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల యజమానులు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



2 మంగళవారం 24 నవంబర్, 2026
తెలుగు దినపత్రిక

ప్రజాచర్చ
తెలుగు దినపత్రిక
సమాజం • న్యాయం • అభివృద్ధి | ఎడిటర్ | మొహమ్మద్ అన్వర్

మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, రంగారెడ్డి
జిల్లా కేంద్రాల నుండి ప్రచురణ

ప్రజా సమస్యలపై కంటోన్మెంట్ వార్డు ఒకటిలో ప్రతిరోజు పాదయాత్ర

-- రూ. 10 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పనులను ప్రారంభించిన బానుక నర్మద మల్లికార్జున్ --





ప్రజాచర్చ ప్రతినిధి

హైదరాబాద్, నవంబర్ 23:
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని వార్డ్ 1 లోని హనుమాన్ జీ కాలనీకి సంబంధించి రిలయన్స్ విల్లా సమీపంలో రూ. 5 లక్షల కంటోన్మెంట్ బోర్డ్ నిధులతో అదేవిధంగా సంచారపురి కాలనీలో రూ. 5 లక్షల బోర్డ్ నిధులతో నూతన డ్రైనేజీ లైన్ పనులను సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ రూ. 10 లక్షల వ్యయంతో రెండు కాలనీలలో డ్రైనేజీ పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ వారంలోనే వార్డులో సుమారుగా రూ. 15 లక్షల నిధులతో డ్రైనేజీ పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ సేవ చేసే నాయకుడు, స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అలాగే గత 13 సంవత్సరాలుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా దేశాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారి స్ఫూర్తితో మేము కూడా ప్రతిరోజూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రాబోయే నెల రోజుల్లో సుమారు రూ. 3 కోట్ల వ్యయంతో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తామని, సంవత్సరం నాటికి కంటోన్మెంట్ లోని అన్ని వార్డుల్లో సుమారు రూ. 5 కోట్ల విలువైన అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి అన్ని వర్క్ ఆర్డర్లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అనంతరం బస్తీ అంతా పాదయాత్ర నిర్వహిస్తూ స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యముగా చెత్తకుండీలు, వీధి దీపాల (స్ట్రీట్ లైట్స్) సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని, భానుక నర్మద గారికి ఘన స్వాగతం పలికి సన్మానించారు.

అనంతరం రిలయన్స్ విల్లాస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్ రీటోలియా మాట్లాడుతూ కాలనీ తమ సమస్యను తెలిపిన వెంటనే బోర్డు



సీఈఓ గారితో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.
సంచారపురి కాలనీకి సంబంధించి కాలనీ ప్రెసిడెంట్ సురేందర్ మాట్లాడుతూ తమకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కావాలని కోరడం తో వెంటనే మన ఎంపీ గారితో స్థానికులకు మాట్లాడించడం జరిగిందని పేర్కొన్నారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ హామీ నెరవేరుస్తానని స్థానికులను మాటివ్వడం జరిగిందని అన్నారు. తమ సమస్యలను అడిగిన వెంటనే స్పందించి పరిష్కరిస్తున్న భానుక నర్మద కు రెండు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు బానుక మల్లికార్జున్, బీజేపీ ఒకటవ వార్డ్ అధ్యక్షులు జయపాల్ రాకేష్ బీజేపీ నాయకులు దత్తాత్రేయ నామాజీ, సునీత ,అనిల్ కుమార్ బూర్మా, గంగారాం, అనిత రామచందని హనుమన్ జీ కాలనికి చెందిన రిలయన్స్ విల్లాస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్ రెటోలియా, వంశీకృష్ణ, శివరామ బ్రహ్మం, వెంకటేష్ విశాల్, రమేష్, సంచారపురి కాలనీకి సంబంధించి కాలనీ అధ్యక్షులు సురేందర్, తిలక్, మూర్తి, శర్మ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

యాదరుషి నిత్య పంచాంగం





గుంటి యాదగిరి
8978161383

శ్రీపరాభవ నామసంవత్సరము కార్తీక మాసం. శరత్‌ఋతువు. దక్షిణాయానం. పక్షము-శుక్ల పక్షము.
తేది: 24-11-2026 మంగళవారం
సూర్యోదయం: ఉ. గం. 6:11 నుండి : సూర్యాస్తమయం: సా. గం. 5:16 వరకు **చంద్రోదయం:** సా. గం. 5:09 నుండి చంద్రాస్తమయం: లేదు..
తిథి: పౌర్ణమి రాత్రి 9:00 వరకు తదుపరి పాడ్యమి. **నక్షత్రం:** కృత్తిక రాత్రి 1:00 వరకు తదుపరి రోహిణి. **యోగం:** పరిఘ 5:51 వరకు తదుపరి-శివర్. **కరణం:** భద్ర ఉ.గం.9:54 వరకు, తదుపరి బవ రాత్రి 9:00 వరకు తదుపరి బాలవ. **శుభ ఘడియలు:** ఉ: 8:02 నుండి 8:23 వరకు మరియు 9:00 నుండి 10:48 వరకు, మధ్యాహ్నం 11:44 నుండి 12:39 వరకు **రాహుకాలం:** సాయంకాలం గం. 3:00 నుండి గం. 4:30, వరకు **యమకాలం:** ఉ.గం. 9:00 నుండి గం. 10:30 వరకు **దుర్ముహూర్తం:** ఉ.గం.8:24 నుండి 9:08, రా.గం. 10:26 నుండి రా. గం. 11:18, 11:18 వరకు **వర్జ్యము:** మ.గం.1:35 నుండి-3:06 వరకు.

పోలియోరహిత సమాజమే బెటర్..

పోలియో చుక్కలు విధిగా వేయించుకోవాలి..
ఆరోగ్యశాఖ సిబ్బందికి సోషల్ వర్కర్ బోనం వీరబాబు
సుమారు 200 మందికి ఫలహారం వితరణ..
పాల్గొన్న మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి బోనం వెంటరత్నం





అంబర్‌పేట్, నవంబర్ 23 :(ప్రజాచర్చ) పోలియోను నివారించాలని, పోలియో రహిత సమాజ బెటర్ అని బాగ్ అంబర్‌పేట్‌కు చెందిన సోషల్ వర్కర్ బోనం వీరబాబు అన్నారు. ఆదివారం ఆరోగ్యశాఖ చేపట్టిన పల్స్ పో లియో చుక్కల మందు వేసే కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి ఫలహారం వితరణ చేశారు. స్వచ్ఛందంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో బాగ్ అంబర్‌పేట్ మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి బోనం వెంకటరత్నం పాల్గొన్నారు. సమాజహితంకోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ హరిశ్రీ తో కలసి చుక్కలు వేసే సిబ్బందికి టిఫిన్ల వితరణ చేయడం పట్ల పలువురు శ్రంసించారు. దాదాపు 200 మందికి ఫలహారం వితరణ చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

పోలియో రహిత సమాజమే మేలు.. || అంబర్ నగర్ నందిమల్ల వరలక్ష్మి పిలుపు..

మహేశుని లక్ష్మయ్య

హైదరాబాద్, నవంబర్ 23:
పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబర్ నగర్ వార్డు కోశాధికారి నందిమల్ల వరలక్ష్మి పిలుపునిచ్చారు. పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కార్యక్ర మం పురస్కరించుకొని సికింద్రా బాద్‌లోని బౌద్ధనగసర్ డివిజన్ అంబర్‌నగర్‌లోని బాల్ వదడి స్కూల్ సరస్వతి స్కూల్‌లలో వరలక్ష్మి పోలియో చుక్కలు కార్యక్ర మాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా పలు





వురు చిన్నారులకు పోలియో చుక్క లు వేశారు.అనంతరం వరలక్ష్మి మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదివరకు పోలియో వ్యాధితో చిన్నారుల జీవితాలు దుర్భరంగా మారేవని, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయిం చాలని సూచించారు.పిల్లల భవిష్యత్తు,ఆరోగ్య భద్రత దృష్ట్యా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, అంబర్నగర్ కాలని వయిస్ ప్రెసిడెంట్ సాయి కిరణ్, ప్రధాన కార్యదర్శి సాయి శరన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ చిన జీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్న గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



మహేశుని లక్ష్మయ్య

హైద్రాబాద్ నవంబర్ 22 :
రాజనాల శ్రీహరి ఆలయంలో గజస్తంభ ప్రారంభం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ చిన్న జీయర్ స్వామి వరంగల్ చౌరస్తాలోని గీతా భవన్ గుడిలో ప్రత్యేక పూజలు చేసి గజ స్తంభాన్ని ఎత్తారు. అనం తరం ఆలయ పూజారులు రంగనాథ చారి, శ్రీను గోపాల్ స్వామి నరసింహమూర్తి పూజారితో ప్రత్యేక పూజలు చేసినారు. అనంతరం గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి చిన్న జీయ ర్ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు తో పాటు గుండా సతీష్, బచ్చు రాధాకృష్ణ, బచ్చు మురళీకృష్ణ, యాద రాజేంద్ర ప్రసాద్, వేముల శ్రీరాములు, అక్కినపల్లి రాము, సూర్యదేవర కృష్ణ, ఇంద్ర, నాగ బండి పద్మ కొండూరు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ప్రకాష్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దర్గా కరుణాకర్





ప్రజాచర్చ ప్రతినిధి

హైదరాబాద్, నవంబర్ 23 :
పోలియో రహిత సమాజమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ప్రకాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దర్గా కర్ణాకర్ పేర్కొన్నారు. ఆదివారం ప్రకాష్ నగర్ డివిజన్‌లో భగవంతపూర్ ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దర్గా కర్ణాకర్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీటవేశిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియోచుక్కలను ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను తప్పకుండా వేయించాలని సూచించారు.
చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. ప్రతి ఐదు ఏళ్ళ చిన్నారులకు వారి తల్లిదండ్రులు తప్పకుండా పోలియో వ్యాజిన్ చుక్కలను వేయించాలని సూచించారు ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంభ జీవిత భీమా పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ పథకాన్ని ప్రకాష్ నగర్‌లోని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రం ఇంచార్జ్ శారద, ఆశ వర్కర్ సంపూర్ణ, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చర్చ
తెలుగు దినపత్రిక
సమాజం • న్యాయం • అభివృద్ధి
ఎడిటర్ | మొహమ్మద్ అన్వర్

మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, రంగారెడ్డి
జిల్లా కేంద్రాల నుండి ప్రచురణ

ఒకే పేరు, మళ్లీ మళ్లీ విలనే ఎందుకు..?

తెలుగు సినిమాల్లో సామాజిక ఇంటిపేర్లపై మూసధోరణి మారాల్సిందే!

బిన్నత్వంలో ఏకత్వం మన భారతీయతకు మూలసూత్రం. ఆ భిన్నత్వాన్ని గౌరవించడం మన కళా సంస్కృతికి కూడా బాధ్యత. సినిమా సమాజంలోని చీకట్లను చూపాలి. అలాగే ఆ చీకట్లను తొలగించే ఆలోచనల వెలుగును కూడా నింపాలి. మీ కల్పనతో మనుషులను గెలవండి, మనుషుల మధ్య సామాజిక గోడలు నిర్మించకండి. విలన్‌కు ఒక పేరు ఉండొచ్చు, కానీ విలనిజానికి ఒక సామాజిక వర్గం పేరు ఉండకూడదు.



కొలను వెంకటేశ్వర రెడ్డి
ఎస్పీ, జైళ్లు (రిటైర్డ్)

సినిమా కేవలం వినోదం కాదు. అది సమాజాన్ని ప్రతిబింబించే అద్దం మాత్రమే కాదు, సమాజం ఆలోచించే విధానాన్ని ప్రభావితం చేసే శక్తివంతమైన మాధ్యమం కూడా. ఒక మంచి సినిమా వంద పుస్తకాలతో సమానమని అంటారు. ఎందుకంటే అది ప్రేక్షకుడిని కేవలం రెండు గంటలు అలరించడమే కాదు, అతని ఆలోచనలను, అభిప్రాయాలను, కొన్నిసార్లు భవిష్యత్ తరాల సామాజిక అవగాహనను కూడా ప్రభావితం చేస్తుంది. అందుకే వెండితెరపై ఒక ప్రాంతాన్ని, ఒక వర్గాన్ని లేదా ఒక సామాజిక గుర్తింపును పదేపదే ఒకే రకమైన ప్రతికూల లక్షణాలతో చిత్రీకరించడం గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. తెలుగు చిత్ర పరిశ్రమలో గత కొన్ని దశాబ్దాలుగా కనిపిస్తున్న ఒక ధోరణి ఇదే ప్రశ్నను ముందుకు తెస్తోంది. ఒకే సామాజిక ఇంటిపేరు, మళ్లీ మళ్లీ విలన్‌కే ఎందుకు? చరిత్రలో జరిగిన ప్రతి మంచి, చెడు సంఘటన వెనుక ఆ కాలంలోని సామాజిక, రాజకీయ పరిస్థితుల ప్రభావం ఉంటుంది. రాయలసీమలో ఒకప్పుడు ఫ్యాక్షన్ రాజకీయాలు, హింసాత్మక ఘర్షణలు జరిగిన చారిత్రక వాస్తవాన్ని ఎవరూ తిరస్కరించలేరు. ఆ వాస్తవికతను ఆధారంగా చేసుకుని సినిమాలు రావడంలో తప్పు లేదు.

కానీ గతంలోని ఒక నిర్దిష్ట కాలాన్ని ఆధారంగా చేసుకుని, నేటికీ ఒకే సామాజిక గుర్తింపును హింస, ఫ్యాక్షనిజం, రక్తపాతం, రాజకీయ దౌర్జన్యం, గ్యాంగ్‌స్టరిజానికి ప్రతీకగా మలచడం సమంజసమేనా? 1990వ దశకం చివరలో, 2000వ దశకం ప్రారంభంలో వచ్చిన కొన్ని రాయలసీమ నేపథ్య చిత్రాలలో రెడ్డి అనే పేరు కేవలం ప్రతినాయకులకు మాత్రమే పరిమితం కాలేదు. సమరసింహారెడ్డి, చెన్నకేశవరెడ్డి వంటి చిత్రాలలో అదే పేరు కలిగిన కథానాయకులు కూడా శక్తివంతమైన పాత్రలుగా కనిపించారు. కానీ తరువాతి కాలంలో కొన్ని కథనాల్లో ఈ పేరు క్రమంగా ఫ్యాక్షన్ నాయకుడు, రాజకీయ బలవంతుడు, గ్యాంగ్‌స్టర్ లేదా దౌర్జన్యకారుడికి సులభమైన గుర్తింపుగా మారుతూ వచ్చినట్లు కనిపిస్తోంది.

ఇక్కడ సమస్య ఒక సినిమాలో ఒక ప్రతినాయకుడికి రెడ్డి అనే పేరు పెట్టడంలో లేదు. సమస్య పునరావృతంలో ఉంది. ఒకే పేరు పదేపదే హింసకు, నేరానికి, ఫ్యాక్షనిజానికి లేదా వ్యంగ్యానికి సంకేతంగా ఉపయోగించబడినప్పుడు, ప్రేక్షకుల మనసులో ఆ పేరుకు ఒక నిర్దిష్ట ప్రతికూల చిత్రం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో సినిమాల ప్రభావం మరింత విస్తరించింది. ఓటీటీలు, సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి మాధ్యమాల ద్వారా ఒక సినిమా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి చేరుతోంది. నేడు తెరపై పదేపదే కనిపించే కల్పిత కథనం, రేపటి తరానికి అదే వాస్తవ చరిత్ర అన్న భావనను కలిగించే అవకాశం ఉంది. ఒక సామాజిక వర్గం పేరు వినగానే, కొట్లాటలు, బాంబులు, ఫ్యాక్షనిజం, రక్తపాతం, అని మాత్రమే గుర్తుకు వచ్చే పరిస్థితి ఏర్పడితే, అది సమాజం పట్ల న్యాయం చేసినట్లా? రెడ్డి అనేది కేవలం రాయలసీమకు పరిమితమైన గుర్తింపు కాదు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వ్యవసాయం, విద్య, వైద్యం, ఉద్యోగాలు, వ్యాపారం, సైన్స్, సాహిత్యం, కళలు, ప్రజాసేవ వంటి అనేక రంగాల్లో పనిచేస్తున్న లక్షలాది సాధారణ కుటుంబాలకు చెందిన సామాజిక గుర్తింపు. ఒక వ్యక్తి చేసిన తప్పుకు బాధ్యత ఆ వ్యక్తిదే. అతని స్వార్థం, అతని ఆలోచన, అతని చర్యలే నేరానికి కారణం. కానీ అతని పేరుతో పాటు సామాజిక వర్గాన్ని కూడా జతచేసి, ముఖ్యంగా సంభాషణల్లో పదేపదే ప్రస్తావించడం మరింత ఆలోచించాల్సిన విషయం. విలన్ చెడ్డవాడు కావచ్చు, కానీ అతని ఇంటిపేరు చెడ్డది కాదు. నేరస్థుడు నేరం చేయవచ్చు, కానీ అతని సామాజిక వర్గం నేరస్థుల సమూహం కాదు. ఒక వ్యక్తి హింసాత్మకుడై ఉండవచ్చు, కానీ ఒక సమాజాన్ని హింసకు ప్రతీకగా మార్చకూడదు. సృజనాత్మక స్వేచ్ఛ రచయితలు, దర్శకులకు తప్పని సరిగా ఉండాలి. సినిమాల్లో బలమైన ప్రతినాయకులు ఉండాలి. సమాజంలోని చెడును చూపాలి. హింసాత్మక వాస్తవాలను కూడా అవసరమైనప్పుడు చిత్రీకరించాలి. కానీ ఒకే సామాజిక గుర్తింపును పదేపదే ప్రతికూలతకు చిరునామాగా మార్చడం సృజనాత్మక స్వేచ్ఛకు మించిన సామాజిక ప్రశ్నను లేవనెత్తుతుంది. నేటి రాయలసీమను కూడా కొత్త కళ్లతో చూడాల్సిన సమయం వచ్చింది. విద్య, సాంకేతికత, పరిశ్రమలు, సాహిత్యం, కళలు, వ్యవసాయం వంటి రంగాల్లో ప్రాంతం మారుతోంది. దశాబ్దాల క్రితం నాటి ఫ్యాక్షన్ కథల కళ్లద్దాలతో నేటి సమాజాన్ని చూడటం వాస్తవికతకు దూరం. తెలుగు సినిమా నేడు అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతోంది. మన కథలు ప్రపంచ ప్రేక్షకులను చేరుతున్నాయి. కాబట్టి మన కథనాలు కూడా మరింత పరిణతి చెందాలి. ఇది సెన్సార్ కోసం చేసే విజ్ఞప్తి కాదు. సృజనాత్మక స్వేచ్ఛను పరిమితం చేయాలన్న డిమాండ్ కాదు. మా విజ్ఞప్తి ఒక్కటే, సామాజిక గుర్తింపుల విషయంలో సమతుల్యత పాటించండి. మంచిని మంచిగా చూపండి. చెడును చెడుగా చూపండి. కానీ మంచి, చెడు రెండింటికీ ఒక సామాజిక వర్గాన్ని శాశ్వత గుర్తింపుగా మార్చకండి. భిన్నత్వంలో ఏకత్వం మన భారతీయతకు మూలసూత్రం. ఆ భిన్నత్వాన్ని గౌరవించడం మన కళా సంస్కృతికి కూడా బాధ్యత. సినిమా సమాజంలోని చీకట్లను చూపాలి. కానీ ఆ చీకట్లను తొలగించే ఆలోచనల వెలుగును కూడా నింపాలి. చివరిగా తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ఒకే వినయపూర్వక విజ్ఞప్తి, మీ కల్పనతో మనుషులను గెలవండి, మనుషుల మధ్య సామాజిక గోడలు నిర్మించకండి. విలన్‌కు ఒక పేరు ఉండొచ్చు, కానీ విల నిజానికి ఒక సామాజిక వర్గం పేరు ఉండకూడదు.

అంబర్‌పేట్ నియోజకవర్గంలో.. ఉద్యమకారులకు అవకాశం ఇవ్వాలి

బీఆర్ఎస్ నేత ఉద్యమకారుడు జీవన్ గౌడ్

అంబర్‌పేట్, నవంబర్ 23: వచ్చే జీహెచ్ఎంసి ఎన్నికల్లో అంబర్‌పేట్ నియోజకవర్గంలో నాలుగు డివిజన్లను తెలంగాణ ఉద్యమకారులకు కేటాయించాలని బీఆర్ఎస్ నేత, ఉద్యమకారుడు జీవన్ గౌడ్ డిమాండ్ చేశారు. అంబర్‌పేట్ యోజకవర్గం ఎనిమిది డివిజన్లుగా రూపాంతరం చెందిందని, ఈ సారి జరిగే ఎన్నికల్లో పార్టీలో మొదటి నుంచి పనిచేస్తున్న ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. ఇప్పటికే ఉద్యమకారులు తీవ్రంగా నష్టపోయి ఉన్నారని, ఉద్యమకారులకు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎటువంటి సహాయం చేయలేదని జీవన్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు కనీసం ఇప్పుడైనా జిహెచ్ఎంసి కౌన్సిలర్ సీట్లు ఇచ్చి న్యాయం చేయాలని, రోజు ఒక పార్టీ మార్చి తిరిగే వాళ్లకు ప్రజలతో ఎటువంటి సంబంధాలు లేని వాళ్లకు డబ్బులు ఇచ్చి టికెట్లు ఇస్తున్నారని ఆరోపించారు. గత 25 ఏళ్లుగా ఫుల్ టైం వర్కర్‌గా ఉద్యమాలు చేస్తూ.. కష్టం వచ్చినా.. నష్టం వచ్చిన పార్టీలో ఉండి ధైర్యంతో కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్నామన్నారు. కష్టపడేది ఉద్యమ కారులైతే.. నాలుగు ప్లెక్సీలు కట్టుకొని రెండు, మూడు అన్నదా నాలు చేసి, అబద్దాలు చెబుతూ, పైపైన తిరిగే వాళ్లకు అవకాశాలు వస్తున్నాయని, స్వాంరాజకీయాలకు స్వస్తి పలికి, నిఖార్సైన ఉద్య మకారులకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రజాసేవే పరమావ ధిగా, ప్రజలలో ఉండి పనిచేసే వారికి, ఉద్యమకారులకు కచ్చి తంగా జిహెచ్ఎంసిలో ఎన్నికల్లో అవకాశం కల్పించాన్నారు. త్వరలో కేటీఆర్, కేసీఆర్‌ను నేరుగా కలసి విన్నవిస్తామని బీఆర్ఎస్ నేత, ఉద్యమకారుడు జీవన్ గౌడ్ తెలిపారు.

టిబి ముప్పే.. టిబిని జయిద్దాం : ప్రొఫెసర్ లిల్లీ మేరి



కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి అన్నారు.

ఏజాతికైనా, వ్యవస్థ కైనా.. జనారోగ్యమే మహాభాగ్యమని, ఎటువంటి లోటు పాట్లుతో సామాజిక స్వస్థతకు తూట్లు పడిన దేశ ఆర్థిక రంగానికి ఒడిదుడుకులు తద్యమని, ప్రపంచంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న అంటూ వ్యాధులలో నిశ్శబ్ద హంశీతకి క్షయ అని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ లిల్లీ మేరి అన్నారు.క్షయ వ్యాధి నివారణకు సరైన సమయంలో మందులు వాడటం ఒకటే మార్గం. ప్రపంచవ్యాప్తంగా క్షయను నిర్మూలించాలంటూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. లక్షలాది తోడేయడమే కాదు,, అసంఖ్యాక కుటుంబాలు వెన్ను విరిచి, మనుగడను గుల్ల బార్చి ఎందరో బాల బాలికలని అనాధలుగా మారుస్తున్న క్షయ వ్యాధి పర్యవసానాల్ని ప్రభుత్వం ఒక్కటే నియంత్రించగల అవకాశం లేదు. ప్రజా వైద్య సేవారంగాన టిబి గుర్తింపు, చికిత్స కోసం సకల సదుపాయాలు ఉన్నాయంటున్నా ఎంతకీ ఆగని మానవ మహా విషాదం దేశవ్యాప్తంగా క్షయ వ్యతిరేక పోరు సత్వరమే ఏకధాటిపైకి రావలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. భారత్, చైనా, దక్షిణాఫ్రికా, నైజీరియా, జింబాబ్వే ఇథియోపియా సహా 30 దేశాలలో క్షయ వ్యాధి అధికంగా ఉంది అని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ లిల్లీ మేరి అన్నారు.

టిబి (క్షయ) సమస్య–తీవ్రత

కేంద్ర గణాంకాల ప్రకారం భారత్ సహా 30 దేశాలలో వ్యాధి తీవ్రత అధికం గా ఉంది. ప్రపంచవ్యాప్త బాధితులలో 29 శాతం మంది భారతదేశము లోనే ఉన్నారు. వీరిలో అత్యధికులు నిరుపేదలే. దేశంలో ఏటా లక్షకు పైగా కొత్త కేసులు అధికారికంగా గుర్తింపునకు నోచుకోవటం లేదు.

టిబి (క్షయ) అంటే...?

టిబి (క్షయ) వ్యాధి మైకో బ్యాక్టీరియశీ ట్యూబర్ క్యూలోసిస్ అనే క్రిమి వలన వచ్చే అంటు వ్యాధి. క్షయ చాలా సులభముగా వ్యాపిస్తుంది. ఇది తీవ్రమైన అంటూ వ్యాధి. ఈ టిబి (క్షయ) క్రిములు ముఖ్యముగా ఊపిరితిత్తులకు సోకి శ్వాసకోస టిబి (క్షయ) వ్యాధిని (పల్మనరీ టిబి) కలిగిస్తాయి. ఇది శరీరంలోని ఇతర భాగాలకు కూడా సోకవచ్చు అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి పేర్కొన్నారు.

ఎలా వ్యాపిస్తుంది?

టిబి (క్షయ) క్రిములు గాలి ద్వారా వ్యాపిస్తాయి. మైకో బ్యాక్టీరియ ట్యూబర్ క్యూలోసిస్ క్రిమి టిబి జబ్బు ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు అతని ఊపిరితిత్తులలో నుండి వచ్చే కఫము ద్వారా గాలిలోకి చేరి దగ్గరలో ఉన్న ఆరోగ్యవంతమైన మనిషి పీల్చితే గాలితో పాటు కలసి అతను ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించి జబ్బుకు పునాది వేస్తుంది. జబ్బు ఉన్న వ్యక్తి ఒక్కసారి దగ్గి కఫము ఊస్తే వేలాది క్రిములు వెలుపలకి వస్తాయి. టిబి జబ్బుతో బాధపడుతున్న వ్యక్తికి దగ్గుతో పాటు రోజు కఫం వస్తుంటే, ఎన్ని కోట్ల క్రిములు వెలుపలకు వస్తున్నాయో, అది ఎంతోమందికి హానికరం. ఒక రోగి కఫములో టిబి క్రిములు ఉంటే అతను సంవత్సరములో మరో 15 మందికి ఈ వ్యాధిని అంటించే అవకాశాలు ఉన్నాయి అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు.

వ్యాధి లక్షణాలు

మూడు వారాలకు మించి కఫముతో కూడిన దగ్గు, సాయంత్రం పూట జ్వరం రావడం, ఆకలి తగ్గటం, చాతిలో నొప్పి, బరువు తగ్గటం, కఫములో రక్తం పడటం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు వెంటనే అందుబాటులోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి, క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలి. ఈ లక్షణాలు కలిగి ఉన్న వారు ఇతరులకు దగ్గర ఉండి దగ్గకూడదు. దగ్గును ఇతరులకు శోకకుండా జాగ్రత్త పడాలి. మాస్కులను వాడాలని, డాక్టర్ ను సంప్రదించాలని ఆచార్యులు లిల్లీ మేరి కోరారు.

టిబి (క్షయ)ని అరికట్టవచ్చు

సకాలంలో వైద్యం తీసుకోవడంతో పాటు కోర్సులు సక్రమంగా పాటిస్తేనే టిబి (క్షయ)వ్యాధిని అరికట్టవచ్చు అని, అందుకు ఐదు ప్రధాన అంశాలను రోగులకు వివరిస్తున్నారు. (1) రెండు వారాలకు మించి దగ్గు ఉన్నచో వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలి. (2) టిబి (క్షయ) వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నుంచి 8 నెలలు క్రమం తప్పకుండా డాట్స్ మందులు వాడాలి. (3) ఆరోగ్య కార్యకర్తల పర్యవేక్షణ లో ఇచ్చే డాట్స్ మందులు మాత్రమే వాడాలి. (4) తేమడ పరీక్షలు సరైన సమయంలో చేయించుకోవాలి. (5) టిబి (క్షయ) నిర్ధారణ పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం వారు అందిస్తున్నారు అని లిల్లీ మేరి తెలిపారు.

టీనేజ్ యువతపై టిబి పంజా

టీనేజ్ యువత పై టిబి పంజా విసురుతుంది. రాష్ట్రంలో టిబి రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న హెచ్ఐవి బాధితులు, చిన్నారుల్లోనే కాదు. టీనేజ్ అమ్మాయిలలోనూ ఇది వెలుగు చూస్తుంది. జన సమూహం ఎక్కువగా ఉన్న హాస్టల్లో ఉండడం, సరైన వ్యాయామం లేకపోవడం, పోటీ పరీక్షల పేరుతో పెరుగుతున్న ఒత్తిడికి తోడు ఆశించిన స్థాయిలో పౌష్టికాహారం అందకపోవడంతో రోక నిరోధక శక్తి తగ్గుతుంది. మరి కొంతమంది ఉదయం పూట ఏమీ తినకుండానే ఖాళీ కడుపుతో కాలేజీకి బయలుదేరి, మధ్యాహ్నం క్యాంటీన్లో రెడీమేడ్ ఫుడ్ తో కడుపు నింపుకోవడం వెరసి పౌష్టికాహార లోపం ఏర్పడుతుంది. దీంతో చాలామంది టిబి బారిన పడుతున్నారు అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు.

ఇక డైలీ గోలి...

వారానికి మూడు రోజులు కోర్సు విధానంలో టిబి వ్యాధిగ్రస్తులు గోలీలు వేసుకోవడం మరిచిపోతే ఇబ్బందులు ఎదురయ్యేవి. వ్యాధిగ్రస్తులు మాత్రలు వేసుకోవటం ఏరోజు మరిచిపోయిన కోర్సు మొత్తం మళ్ళీ ప్రారంభించాల్సి ఉండేది. దీంతో వ్యాధిగ్రస్తుల సంఖ్య తగ్గకపోగా, ఏటేటా కొత్త వారిని గుర్తిస్తుండేవారు. ఈ మేరకు లోపాలను సవరించేందుకు కొత్త విధానములో రోజు మాత్రలు వేసుకోవడంతో ఎవరూ మర్చిపోరని, తద్వారా వ్యాధిగ్రస్తుల సంఖ్య తగ్గుముఖం పడుతుందని ప్రభుత్వం భావించింది. ఈ కొత్త విధానములో వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకునే అవకాశం ఉంది. నిత్యము గోలీలు వేసుకుంటే టిబి సూక్ష్మజీవులు త్వరగా నాశనమై వ్యాధి క్రమంగా తగ్గుతుందని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు.

చిన్నపిల్లలకు ప్రత్యేకం

టిబి బారిన పడిన చిన్నారులకు ప్రస్తుత విధానంలో మార్పులు చేశారు. గతంలో గోలీలు మింగేందుకు చిన్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదుల మేరకు సులువుగా నీటిలో కరిగిపోయే మందులను సిద్ధం చేశారు. దీంతో చిన్న పిల్లలకు గోలీలను నీటిలో కలిపి పిల్లలకు తాగిస్తే సరిపోతుంది అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి అన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు 500 రూపాయలు

క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులతో పాటు ప్రభుత్వం 500 రూపాయలు అందజేస్తుంది. బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడటంతో పాటు పౌష్టికాహారము తీసుకోవాల్సి ఉంటుంది.

ప్రజా చర్చ
తెలుగు దినపత్రిక
సమాజం • న్యాయం • అభివృద్ధి
ఎడిటర్ | మొహమ్మద్ అన్వర్

మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా కేంద్రాల నుండి ప్రచురణ

కేసీఆర్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలి

రాష్ట్ర ప్రజలంతా సుఖంగా ఉండాలి : స్ఫటిక లింగానికి మాజీ ఎమ్మెల్యే సునీత హేందర్ రెడ్డి అభిషేకం

రాగి సహదేవ్



యాదగిరికొండ, నవంబర్ 23: (ప్రజాచర్చ) కేసీఆర్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ స్వామివారులను ప్రార్థించినట్లు మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తెలిపారు. కార్తీక సోమవారం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని.. శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. యాదగిరిగుట్ట దేవస్థానంలో శివకేశవుల నిలయమైన శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో స్ఫటిక లింగానికి కేసీఆర్ పేరున ఆమె అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రానికి పట్టిన అరిష్టం తొలగిపోవాలని, కేసీఆర్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు వివరించారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

-- ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి --

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా : నవంబర్ 23: మన కరెంట్‌ను అదానీ చేతుల్లో పెట్టొద్దు. ప్రభుత్వ పరిధిలోనే మన కరెంటు ఉండాలి. తెలంగాణ రాష్ట్రంలో గృహ విద్యుత్ కనెక్షన్లకు ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తాం. సెల్ ఫోన్లు రీ ఛార్జ్ చేసుకున్నట్టు కరెంట్ మీటర్లు రీ ఛార్జ్ చేసుకుంటేనే కరెంట్ సరఫరా చేస్తామనడం ఆ ప్రజాస్వామికమైన చర్య. ఉచిత కరెంట్‌ను ఎత్తివేసేందుకే స్మార్ట్ మీటర్లు తెరపైకి తెస్తున్నారు.



మన కరెంట్‌ను అదానీ చేతుల్లో పెట్టవద్దు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి. బండారు లక్ష్మారెడ్డి డిమాండ్. ఏకపక్ష నిర్ణయాలతో కరెంటు మీటర్లను ఏర్పాటు చేస్తే ప్రజా గ్రహానికి గురి కావలసి వస్తుంది.

శ్రీ అయ్యప్ప పడిపూజలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



(రాగి సహదేవ్)

యాదగిరిగుట్ట, నవంబర్ 23:(న్యూస్ పోస్ట్) యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్ నాయకుడు వాసం రమేష్ స్వగృహంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష సమయాలలో ఈ ప్రత్యేక ఆధ్యాత్మిక పడిపూజ నిర్వహిస్తారు. అయ్యప్ప స్వామి పై భక్తితో భజనలు, కీర్తనలు చేశారు. అయ్యప్ప స్వామి పడిపూజ లో పాల్గొనటం తనకు లభించిన భాగ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. పడిపూజ చేసిన వాసం రమేష్ కుటుంబాన్ని అయ్యప్ప స్వామి చల్లగా ఉండాలని, ఆశీర్వదించాలని ఆమె కోరుకున్నారు.

కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలి: సునీత

తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖంగా ఉండాలి
స్ఫటిక లింగానికి మాజీ ఎమ్మెల్యే సునీత హేందర్ రెడ్డి అభిషేకం

రాగి సహదేవ్



యాదగిరి కొండ, నవంబర్ 23: (న్యూస్ పోస్ట్) కసీఆర్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ స్వామివారులను ప్రార్థించినట్లు మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తెలిపారు. కార్తీక సోమవారం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని.. శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. యాదగిరిగుట్ట దేవస్థానంలో శివకేశవుల నిలయమైన శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో స్ఫటిక లింగానికి కేసీఆర్ పేరున ఆమె అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రానికి పట్టిన అరిష్టం తొలగిపోవాలని, కేసీఆర్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు వివరించారు.

బీటీఆర్ విల్లాస్‌లో ఆరోగ్య చైతన్యానికి కొత్త చిరునామా..

16 గంటల సైక్లింగ్ సంకల్పానికి సలాం!

> “ ఆరోగ్యం గురించి మాట్లాడేవారు ఎందరో ఉంటారు. ఆరోగ్యం కోసం అప్పుడప్పుడు వ్యాయామం చేసేవారూ ఉంటారు. కానీ ఆరోగ్యాన్ని ఒక సామూహిక ఉద్యమంగా మార్చి, అందరిలోనూ స్ఫూర్తి నింపే ప్రయత్నం చేసేవారు కొందరే. అలాంటి అరుదైన ప్రయత్నానికి బిటిఆర్ విల్లాస్ వేదికైంది. అన్ని వయసుల వారికి క్రీడా స్ఫూర్తినిస్తోంది. హ్యాట్సాఫ్ మాధవ్ రెడ్డి, హ్యాట్సాఫ్ బిటీఆర్ సైక్లింగ్ ఛాంపియన్స్.

ఒక గంట కాదు, రెండు గంటలు కాదు, ఏకంగా 16 గంటల పాటు కాళ్లు నేలను తాకకుండా నిరంతరాయంగా సైకిల్ తొక్కడం సాధారణ విషయం కాదు. అది శారీరక సామర్థ్యానికి మాత్రమే కాదు, మానసిక స్థైర్యానికి, పట్టుదలకు, లక్ష్యసాధనకు కూడా గొప్ప పరీక్ష. బిటిఆర్ విల్లాస్‌లో నిర్వహించిన నాన్‌స్టాప్ సైక్లింగ్ పోటీ అందరినీ అబ్బురపరిచింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు వివిధ వయసులకు చెందిన 20 మంది ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన ఈ పోటీలో పాల్గొన్నవారు పార్కు చుట్టూ సైకిల్‌పై చక్కర్లు కొడుతూ తమ పట్టుదలను చాటారు. అలసట, నిద్ర వంటి సవాళ్లను అధిగమిస్తూ 16 గంటల పాటు కొనసాగిన ఈ పోటీ కమ్యూనిటీలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. మరో విశేషం ఏమిటంటే, యువ సైక్లిస్టులు శ్రేయాస్, ఆశ్య, వేదాన్ష్, అర్జున్‌లు ఏడు గంటల పాటు నిరంతరాయంగా సైక్లింగ్ చేసి తమ ప్రతిభను నిరూపించుకున్నారు. వీరి ఉత్సాహం ఇతర చిన్నారులకు ఆదర్శంగా నిలిచింది. ఈ కార్యక్రమం మన సమాజానికి ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తోంది. నేటి పిల్లలు, యువతలో ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, టీవీలు, వీడియో గేమ్స్‌కే పరిమితమవుతోంది. పెద్దల్లోనూ వ్యాయామం పట్ల నిర్లక్ష్యం పెరుగుతోంది. ఫలితంగా జీవనశైలి సంబంధిత అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సైక్లింగ్, వాకింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలను ప్రోత్సహించడం అత్యవసరం. ఈ అద్భుత కార్యక్రమానికి రూపకల్పన చేసి, విజయవంతంగా నిర్వహించిన మాధవ్ రెడ్డి ఆలోచన, చొరవ అభినందనీయం. ఆరోగ్యమే మహాభాగ్యం అనే మాటను ఆచరణలో చూపిస్తూ, ఆరోగ్యాన్ని వ్యక్తిగత బాధ్యత నుంచి సామూహిక సంస్కృతిగా మార్చే ప్రయత్నం ఆయనది. నిర్వాహక బృందం, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సేవకులు, ప్రేక్షకుల సహకారం కూడా ప్రశంసనీయం. గేటెడ్ కమ్యూనిటీలు కేవలం విలాసవంతమైన నివాసాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలి, సామాజిక ఐక్యత, క్రీడాస్ఫూర్తికి కేంద్రాలుగా మారాలి. ఇందుకు దీ= విల్లాస్ కార్యక్రమం ఒక మంచి ఉదాహరణ. గుర్తుంచుకోవాల్సింది ఒక్కటే, పోటీలో గెలవడం గొప్ప కాదు, ఆరోగ్యంపై ఆసక్తిని గెలిపించడం గొప్ప 16 గంటలు తిరిగింది సైకిల్ చక్రమే కావచ్చు, కానీ ఆ చక్రం తిప్పిన స్ఫూర్తి వందలాది మందిలో కొత్త ఆలోచనలకు చలనాన్ని కలిగించాలి. ప్రతి ఇంట్లో ఆరోగ్యం, ప్రతి వీధిలో క్రీడాస్ఫూర్తి, ప్రతి తరంలో చైతన్యం వెల్లివిరియాలి. పాల్గొన్న 20 మంది సైక్లిస్టులకు, యువ ఛాంపియన్లకు, నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు.
హ్యాట్సాఫ్ మాధవ్ రెడ్డి. హ్యాట్సాఫ్ బిటిఆర్ సైక్లింగ్ ఛాంపియన్స్.



కొలను వెంకటేశ్వర రెడ్డి
ఎస్పీ, జైళ్లు (రిటైర్డ్)



ప్రజా చర్చ
తెలుగు దినపత్రిక
సమాజం • న్యాయం • అభివృద్ధి
ఎడిటర్ | మొహమ్మద్ అన్వర్

మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్,
రంగారెడ్డి జిల్లా కేంద్రాల నుండి ప్రచురణ

టీమిండియా రికార్డు బద్దలు కొట్టిన ఇంగ్లాండ్

మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా ఆస్ట్రేలియాతో శనివారం జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు అరుదైన ఘనత నమోదు చేసింది. ఈ చరిత్రాత్మక మైదానంలో అత్యధిక టీ20 అంతర్జాతీయ స్కోరు సాధించిన జట్టుగా ఇంగ్లండ్ చరిత్ర సృష్టించింది.



మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా ఆస్ట్రేలియాతో శనివారం జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు అరుదైన ఘనత నమోదు చేసింది. ఈ చరిత్రాత్మక మైదానంలో అత్యధిక టీ20 అంతర్జాతీయ స్కోరు సాధించిన జట్టుగా ఇంగ్లండ్ చరిత్ర సృష్టించింది. తద్వారా ఈ గ్రౌండ్‌లో నాలుగేళ్లుగా టీమిండియా పేరిట ఉన్న అత్యధిక స్కోరు రికార్డును అధిగమించింది. 2022 టీ20 ప్రపంచకప్‌లో మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఐదు వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. తాజా మ్యాచ్‌లో 187 పరుగులు చేసిన ఇంగ్లండ్ జట్టు.. భారత్ ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టింది. కాగా, కంగారు గడ్డపై ఇంగ్లండ్‌కు ఇది మూడో అత్యధిక టీ20 స్కోరు కావడం విశేషం. 2022లో పెర్త్‌లో ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్ చేసిన 208/6 స్కోరే వారి అత్యధిక స్కోరు. రెండోస్థానంలో 2014లో హోబర్ట్‌లో ఆతిథ్య జట్టుపై చేసిన 200/9 స్కోరు ఉంది. తాజాగా రికార్డు స్థాయి స్కోరు సాధించినప్పటికీ ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ పరాజయం పాలైంది. ఉత్కంఠభరితంగా సాగిన పోరులో ఆస్ట్రేలియా మూడు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్, నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 187 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 188 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 7 వికెట్లు కోల్పోయి 19.5 ఓవర్లలో ఛేదించింది. ఆసీస్ విజయంలో నిఖిల్ చౌదరి (66), సామ్ హార్పర్ (32), జాక్ ఎడ్వర్డ్స్ (25) కీలక పాత్ర పోషించారు.



వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. కివీస్ రెండో ఇన్నింగ్స్‌లోనూ భారత్‌కు శుభారంభం అందించాడు. తాను వేసిన తొలి ఓవర్లలోనే న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లాథమ్‌ను అద్భుతమైన బంతితో పెవిలియన్‌కు పంపాడు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లోనూ బుమ్రా మొదటి ఓవర్‌లోనే లాథమ్ వికెట్‌ను పడగొట్టడం విశేషం. న్యూజిలాండ్ రెండు ఇన్నింగ్స్‌ల తొలి ఓవర్‌లోనే వికెట్లు సాధించడం ద్వారా బుమ్రా ఓ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఒకే టెస్టు మ్యాచ్‌లోని రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ తొలి ఓవర్‌లో వికెట్లు తీసిన మూడో భారత బౌలర్‌గా బుమ్రా నిలిచాడు. బుమ్రా కంటే ముందు శ్రీశాంత్, జహీర్ ఖాన్ మాత్రమే ఈ ఘనత సాధించారు. అలానే న్యూజిలాండ్ టెస్టు బుమ్రాకు మరో మైలురాయిని అందించింది. ఒక టెస్టు మ్యాచ్‌లో తొలి ఓవర్‌లోనే అత్యధిక సార్లు వికెట్ తీసిన భారత బౌలర్ కపిల్ దేవ్ రికార్డును బుమ్రా సమం చేశాడు. వీరిద్దరూ తమ టెస్ట్ కెరీర్‌లో ఈ ఘనతను ఏడుసార్లు సాధించారు. ఓవరాల్‌గా తొలి ఓవర్‌లోనే అత్యధిక సార్లు వికెట్ తీసిన బౌలర్ల జాబితాలో మాజీ ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ అండర్సన్(29 వికెట్లు) అగ్రస్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన మిచెల్ స్టార్క్ (26 వికెట్లు) చమిందా వాస్(19 వికెట్లు) గ్లెన్ మెక్‌గ్రాత్(19 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.



టెస్ట్ క్రికెట్‌లో చరిత్రలో సృష్టించిన టీమిండియా ..



వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా పరుగుల సునామీ సృష్టించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 9 వికెట్ల నష్టానికి 720 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా పరుగుల సునామీ సృష్టించింది. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 368 పరుగులు చేయగా.. ఆదివారం నాలుగో రోజు రెండో సెషన్‌లో భారత్ 9 వికెట్ల నష్టానికి 720 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. దీంతో టీమిండియాకు 352 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఈ క్రమంలోనే టెస్ట్ చరిత్రలోనే నిలిచిపోయే ఓ అరుదైన రికార్డును భారత్ నమోదు చేసింది. టెస్టు చరిత్రలోనే తొలిసారిగా ఒకే ఇన్నింగ్స్‌లో తొలి ఏడు వికెట్లకు 50 అంతకంటే ఎక్కువ పరుగుల భాగస్వామ్యాలు నెలకొల్పిన జట్టుగా భారత్ చరిత్ర సృష్టించింది. అంతేకాకుండా టెస్టు ఇన్నింగ్స్‌లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువసార్లు ఏడు లేదా అంతకంటే ఎక్కువ 50+ భాగస్వామ్యాలు నమోదు చేసిన తొలి జట్టుగానూ భారత్ నిలిచింది. గతంలో 2007లో ఇంగ్లండ్‌తో లార్డ్స్‌లో జరిగిన టెస్టులో భారత్ ఈ ఘనతను సాధించింది.

వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా పరుగుల సునామీ సృష్టించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 9 వికెట్ల నష్టానికి 720 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

అప్పుడు టీమిండియా ఒకే ఇన్నింగ్స్‌లో 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగుల ఎనిమిది భాగస్వామ్యాలను నమోదు చేసింది. అలానే న్యూజిలాండ్ గడ్డపై భారత్ సాధించిన 720 పరుగులే అత్యధిక స్కోరు కావడం విశేషం. గతంలో 2019లో హామిల్టన్‌లో బంగ్లాదేశ్‌పై కివీస్ చేసిన 715/6 డిక్లేర్డ్ రికార్డును భారత్ అధిగమించింది. కివీస్‌పై టెస్టుల్లో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. గతంలో 1995లో వెల్లింగ్టన్‌లోనే వెస్టిండీస్ 660/5 డిక్లేర్డ్ చేసింది. తాజాగా ఆ రికార్డును టీమిండియా బ్రేక్ చేసింది. మరోవైపు విదేశాల్లో భారత్‌కు ఇదే అత్యధిక టెస్టు స్కోరు కావడం గమనార్హం.

ఐపీఎల్-2027 వేలం తేదీ, వేదిక ఖరారు!

స్పోర్ట్స్ డెస్క్: ఐపీఎల్ 2027కు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. మినీ వేలం తేదీ, సమయం, వేదికను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధికారికంగా ప్రకటించింది. బుధవారం ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఈ వివరాలతో ప్రకటన విడుదల చేసింది. దీంతో వేలం తేదీ, వేదికపై గతకొన్ని రోజులుగా సాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. బీసీసీఐ అధికారిక ప్రకటన ప్రకారం.. డిసెంబర్ 16న ఐపీఎల్ 2027 మినీ వేలం జరగనుంది. గోవాలోని ఐటీసీ గ్రాండ్ హోటల్ వేదికగా ఈ వేలం జరగనుంది. ఈ మినీ వేలం మూడేళ్ల తర్వాత తిరిగి భారత్‌లో జరగనుండటం విశేషం. గత మూడు సీజన్ల వేలం దుబాయ్, జెద్దా, అబుదాబి నగరాల్లో జరిగాయి. చివరిసారి 2023లో భారత్ లో ఈ వేలం జరిగింది. ప్రస్తుత సైకిల్‌లో జరగబోయే చివరి మినీ వేలం ఇదే కావడం గమనార్హం. ఐపీఎల్ 2027 మినీ వేలం డిసెంబర్ 16న ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుంది. సాధారణంగా ఐపీఎల్ అక్షన్లు మధ్యాహ్నం పారంభమవుతుంటాయి. అయితే ఈసారి సమయాన్ని ముందుకు మార్చడం వెనుక ప్రసారకర్తల వ్యూహం ఉన్నట్లు సమాచారం. ఈ వేలం భారత్‌లోని స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం కానుంది. అలానే జియోహాట్‌స్టార్ వెబ్‌సైట్, యాప్‌లో కూడా ప్రత్యక్ష ప్రసారం కానుంది.

ఐపీఎల్ -2027
సీసీఐ
అధికారిక ప్రకటన విడుదల



డిసెంబర్ 16న ఐపీఎల్ 2027 మినీ వేలం జరగనుంది. గోవాలోని ఐటీసీ గ్రాండ్ హోటల్ వేదికగా ఈ వేలం జరగనుంది. ఈ మినీ వేలం మూడేళ్ల తర్వాత తిరిగి భారత్‌లో జరగనుండటం విశేషం.

ప్రజా చర్చ
తెలుగు దినపత్రిక
సమాజం • న్యాయం • అభివృద్ధి
ఎడిటర్ | మొహమ్మద్ అన్వర్

మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, రంగారెడ్డి
జిల్లా కేంద్రాల నుండి ప్రచురణ

నేషనల్ ఇంటిగ్రేషన్ వీక్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్స్‌లో విజేతలకు బహుమతుల ప్రదానం

సంగెం రాములు



హైదరాబాద్, నవంబర్ 23: రాజీవ్ గాంధీ స్పోర్టిన్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన 'జాతీయ సమైక్యతా వారోత్సవ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్-2026 ఘనంగా జరిగింది. హైదరాబాద్‌లోని బేగంపేట మయూర్ మార్గ్‌కు చెందిన రాజీవ్ గాంధీ స్పోర్టిన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం (22 నవంబర్ 2026) నిర్వహించారు. ఈ 'నేషనల్ ఇంటిగ్రేషన్ వీక్ ఓపెన్ & ఏజ్-కేటగిరీ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్స్ ను అచ్చంపేట మాజీ ఎమ్మెల్యేస్వర్గీయ ఆర్యం మనోహర్ మెమోరియల్ చెస్ టోర్నమెంట్స్ నుమాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఆర్యం మనోహర్ జ్ఞాపకార్థంగా తనయుడు బాలాజీమనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిసింది. బేగంపేటలోని గీతాంజలి సీనియర్ స్కూల్ వేదికగా జరిగింది.ఈ టోర్నమెంట్‌లో వివిధ విభాగాల నుండి క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

5 రౌండ్ల స్విస్ సిస్టమ్ పద్ధతిలో (25 నిమిషాలు + 5 సెకన్ల టైమ్ కంట్రోల్) జరిగిన ఈ పోటీలకు చీఫ్ ఆర్బిటర్‌గా కేతావత్ శివ కుమార్ వ్యవహరించారు. ఓపెన్ విభాగంలో విజేతలకు మొత్తం ?10,000 నగదు బహుమతులతో పాటు టాప్ 10 క్రీడాకారులకు ట్రోఫీలు అందజేశారు. అలాగే అండర్-8, అండర్-10, అండర్-13 విభాగాలలో బాలురు, బాలికలకు వేర్వేరుగా ట్రోఫీలు మరియు పాల్గొన్న క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలు (పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు) ప్రదానం చేశారు.



ప్రధాన విజేతల వివరాలు:

ఓపెన్ విభాగం (టాప్ 10):

1. రాయల కిరణ్ (ప్రథమ - ?2,200 + ట్రోఫీ)
2. దార్మిక నూతి (ద్వితీయ - ?1,500 + ట్రోఫీ)
3. పురవ్ జైన్ (తృతీయ - ?1,100 + ట్రోఫీ)
4. ముత్యాల మహేష్ కుమార్ (4వ స్థానం - ?900 + ట్రోఫీ)
5. సానా మనస్వి (5వ స్థానం - ?800 + ట్రోఫీ)
6. ఎం. అభిమన్యు (6వ స్థానం - ?700 + ట్రోఫీ)
7. జి. కె. ఎల్. రఘువీర్ (7వ స్థానం - ?700 + ట్రోఫీ)
8. ఎం. నాగరాజు (8వ స్థానం - ?700 + ట్రోఫీ)
9. బి. శ్రేష్ఠ ట్రైఫోనీ (9వ స్థానం - ?700 + ట్రోఫీ)
10. బి. వి. వి. షణ్విక్ రెడ్డి (10వ స్థానం - ?700 + ట్రోఫీ)

అండర్-13 విభాగం:

బాలురు: 1. కవిన్ గ్రీన్, 2. సామీప్య విజయ్, 3. రీతేష్ సిద్ధార్థ్ పున్నా, 4. సిహెచ్. సంకేత్, 5. ఎస్. హర్ష వర్ధన్.

బాలికలు: 1. అక్షయ పున్నా, 2. పెరెడ్డి తన్విక, 3. పి. సహస్ర, 4. గోనెల భవిష్య.

అండర్-10 విభాగం:

బాలురు: 1. తెలంగ్ ఆదిష్, 2. ఎస్. దేవమిత్రన్, 3. పి. చరణ్ రాజు, 4. కొండా అయాన్ష్, 5. సౌరిక్ దత్తా.

బాలికలు: 1. సాహా భాస్వత, 2. శ్రీత కళ్యాణి వాసిరెడ్డి, 3. కె. రిషిక రాథోడ్, 4. ఐ. ధన శ్రీ.

అండర్-8 విభాగం:

బాలురు: 1. కొరెల్ల ధ్రువ సాయి, 2. వివాన్ సెహగల్, 3. శివాంష్ దుడేజా, 4. విహాన్ జన్మేజయ్ టక్కర్, 5. వివాన్ వీరేష్ బిరాదార్.

బాలికలు: 1. మెహ్రీన్ షేక్ వై. సుహీరా, 2. పి. జానకి దేవస్య, 3. సానా దక్షిత్.విరంతా వారి వారి క్యాటగిరిలో విజేతలు గా నిలిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తేజస్వి-కార్తీక వివాహ వేడుకల్లో పాల్గొన్న మంద జగన్



హైద్రాబాద్ నవంబర్ 22 : పాటిల్ పూజ- పాటిల్ కృష్ణ దంపతుల పుత్రిక తేజస్వి వివాహం కార్తీక్‌తో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు చిన్ననాటి స్నేహితులైన మంద భవాని-జగన్ దంపతులు హాజరై నూతన వధూవరులు తేజస్వి, కార్తీక్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులందరూ ఒకచోట చేరి ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆడపు శివం, వేణు, సూరి, చక్రం, రామకృష్ణ, బాలకృష్ణ, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు వెంకటరమణ మృతికి
టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

-- నివాళులర్పించిన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య --



హైదరాబాద్, నవంబర్ 23: (ప్రజాచర్చ) : హైదరాబాద్ అంబర్‌పేటలో గుండెపోటుతో హఠాన్మరణం చెందిన జర్నలిస్టు వనం వెంకటరమణ భౌతిక కాయానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నివాలర్పించారు. సోమవారం ఉదయం ఆయన వెంకటరమణ ఇంటికి వెళ్ళి ఆయన భౌతిక కాయంపై పూలమాల ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో పాటు ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, ఫెడరేషన్ నాయకులు సతీష్ ముదిరాజ్, వర్కాల కిష్టయ్య, యాదయ్య తదితరులు కూడా వెంకటరమణ భౌతిక కాయంపై పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య వెంకటరమణ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పదేళ్ళుగా జర్నలిజం వృత్తిలో కొనసాగిన వెంకటరమణ చిన్న వయసులోనే గుండెపోటుకు గురై చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. జర్నలిజం వృత్తిని నమ్ముకొని, నీతి నిజాయితీతో పని చేశారని, జర్నలిజంలో ఎదుగుతున్న తరుణంలో ఇలా జరగడం విచారకరమని మామిడి సోమయ్య పేర్కొన్నారు. పలు టీవీ చానళ్ళు,పత్రికల్లో రిపోర్టర్ గా నిబద్ధతతో పని చేసిన వెంకటమరణ ఇటీవల తెలుగు ప్రభ పత్రికలో రిపోర్టర్ గా చేరి తన వృత్తిని అంకితభావంతో కొనసాగించారని అన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న వెంకటరమణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మామిడి సోమయ్య కోరారు. వెంకటరమణ లాంటి ఎంతోమంది జర్నలిస్టులు ఏళ్ళతరబడి జర్నలిస్టుగా పనిచేసి చివరికి పేదరికంతో, అనారోగ్యంతో చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ప్రభుత్వం కనీసం ఉచిత వైద్యం, పింఛన్ వంటి సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీస్ హ్యాట్రిక్ విజయాలు కొనసాగించాలి

నగర పోలీస్ కమిషనర్ మహేష్ మురళీధర్ భగవత్



హైదరాబాద్, నవంబర్ 23: (ప్రజాచర్చ) వరుసగా మూడు అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లలో 'ఓవరాల్ టీమ్ ఛాంపి యన్‌షిప్' కైవసం చేసుకున్న తెలంగాణ పోలీస్ శాఖ, రాబోయే జాతీయ స్థాయి పోటీలలోనూ అదే విజయపరంపరను కొనసాగించాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ ఆకాంక్షించారు. సోమవారం ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో జరిగిన '3వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్ -- 2026' ప్రారంభోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నేర స్థలానికి మొదట చేరుకునే పోలీసు అధికారి మొదటి కొన్ని నిమిషాల్లో గమనించి, భద్రపరిచే ఆధారాలే మొత్తం దర్యాప్తు దిశను నిర్దేశిస్తాయని పేర్కొన్నారు. 2024 జూలై 1 నుండి అమలులోకి వచ్చిన నూతన నేర చట్టాలు ప్రకారం నేర స్థలంలో 'ఇ-సాక్ష్య' ద్వారా ఆడియో, వీడియో ఆధారాలను సేకరించడం తప్పనిసరి అయ్యిందని గుర్తుచేశారు. గతంలో క్లూస్ టీమ్ నిర్వహించిన బాధ్యతలను ఇప్పుడు ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో సిబ్బంది సమర్థవంతంగా నిర్వర్తించాల్సి ఉందని, ఇందుకు ఈ డ్యూటీ మీట్ సాధన ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కేవలం ఒక్కరోజు సాధనతోనే క్రీడాకారులు అద్భుతమైన మార్చ్ పాస్ట్ నిర్వహించడంపై ఆయన అభినందనలు తెలిపారు. వచ్చే నెల డిసెంబర్ 15 నుండి 20వ తేదీ వరకు ముంబైలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరగనున్న అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌కు రాష్ట్ర జట్టును ఎంపిక చేసేందుకు ఈ నాలుగు రోజుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. నిబంధనల ప్రకారం గత మూడేళ్ల విజేతలకు మళ్ళీ అవకాశం లేనందున, కొత్త ప్రతిభను వెలికితీసి సీఐడీ విభాగం పర్యవేక్షణలో 15 నుండి 20 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించి అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌కు పంపనున్నట్లు తెలిపారు. పోటీల సందర్భంగా ఇతర యూనిట్ల సహోద్యోగుల పనితీరును పరిశీలిస్తూ, నేర్చుకోవడం మరియు నేర్పించడం అనే స్ఫూర్తితో క్రమశిక్షణతో మెలగాలని సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించేటప్పుడు చూపే శ్రద్ధనే ఇక్కడ జరిగే ప్రతి అంశంలోనూ కనబరచాలని కోరారు.

అంతకుముందు, అడిషనల్ సీపీ (క్రైమ్స్ & సిట్) శ్రీ ఎం. శ్రీనివాసులు, ఐపీఎస్ స్వాగతోపన్యాసం చేస్తూ, రాష్ట్రంలోని 16 విభాగాల (జోన్-1 నుండి జోన్-7 వరకు, కమిషనరేట్లు, సీఐడీ, ఇంటెలిజెన్స్, ఆక్టోపస్, గ్రేహౌండ్స్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో, టీజీఎస్పీ తదితర) నుండి దాదాపు 500 మంది పోటీదారులు ఈ మీట్‌లో పాల్గొంటున్నట్లు తెలిపారు. రాబోయే నాలుగు రోజుల పాటు ఆరు ప్రధాన విభాగాలలో -- -సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్, పోలీస్ ఫోటోగ్రఫీ, పోలీస్ వీడియోగ్రఫీ, ఐటీ ప్రొఫిషియన్సీ, డాగ్ స్క్వాడ్, మరియు యాంటీ-సబోటేజ్ చెక్-- -మొత్తం 21 అంశాలలో పోటీలు జరుగుతాయని వివరించారు. అతి తక్కువ సమయంలో ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఆతిథ్యం ఇచ్చే అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) గారికి, వేదిక మరియు వసతి సౌకర్యాలను కల్పించిన తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ గారికి, ప్రధాన సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న సీఐడీ విభాగానికి, అలాగే ఈ కార్యక్రమానికి సహక రిస్తున్న ప్రస్తుత మరియు విశ్రాంత పోలీసు అధికారులందరికీ కమిషనర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. రమేష్, ఐపీఎస్; అడిషనల్ సీపీ, శ్రీ తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్; డీఐజీ (సీఐడీ) శ్రీ నారాయణ నాయక్, డీసీపీలు పాల్గొన్నారు.



బాసరలో రుద్ర హోమం

బాసర, నవంబర్ 23: శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ ము కోటి పార్థివశివలింగ శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగమందిర మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హైదరాబాద్ వాస్తవ్యులు లహరి నృత్య నికేతన్ నృత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పి పి రూన్సీ రామ్ ప్రియ శిష్యులు డాక్టర్ మనస్విత మరియు కనరాజ్ సాన్వి ఆధ్వర్యంలో 21 మంది కళాకారులతో చేసిన నృత్యము ప్రేక్షకులకు ఆకట్టుకున్నది. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధశర్మ నాట్య గురువు కు ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవా పురస్కారం అందజేశారు. మరియు కళాకారులకు అభినందిస్తూ ప్రశంసా పత్రములను అందజేసినారు.

ప్రజా చర్చ
తెలుగు దినపత్రిక
సమాజం • న్యాయం • అభివృద్ధి
ఎడిటర్ | మొహమ్మద్ అన్వర్

మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, రంగారెడ్డి
జిల్లా కేంద్రాల నుండి ప్రచురణ

రిస్క్ అంటే.. నాకెంతో ఇష్టం

నటి కీర్తిసురేశ్



నటి కీర్తిసురేశ్ తన సినిమాల ఎంపికలో ఎప్పుడూ ఒకే మూసలో ఉండటానికి ఇష్టపడరు. కొత్తదనం ఉన్న కథల వైపు ఆమె అడుగులు వేస్తుంటారు..

నటి కీర్తిసురేశ్ తన సినిమాల ఎంపికలో ఎప్పుడూ ఒకే మూసలో ఉండటానికి ఇష్టపడరు. కొత్తదనం ఉన్న కథల వైపు ఆమె అడుగులు వేస్తుంటారు. 'మహానటి' తర్వాత తన కెరీర్‌లో అత్యంత ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది 'డోరతి'. అలాగే, ఇటీవలే విడుదలై అంతర్జాతీయ స్థాయిలో ఆదరణ పొందుతోంది 'అక్క' వెబ్‌సిరీస్. తనపై వచ్చే ట్రోలింగ్, ప్రయాణాల్లో ఎదురైన చేదు అనుభవాల గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మనసు విప్పి మాట్లాడారు.''నిజానికి 'బేబీ జాన్' సినిమా కంటే ముందే నేను సైన్ చేసిన ప్రాజెక్ట్ 'అక్క'. ఇదే నా తొలి హిందీ ప్రాజెక్ట్‌గా రావాల్సింది. ఒక వెబ్‌సిరీస్ ఫార్మాట్‌లో నేను ఇంతకుముందు ఎప్పుడూ పనిచేయలేదు. పైగా ఈ కథ విన్నప్పుడే నాకు చాలా బలంగా అనిపించింది. అందుకే వెంటనే ఒప్పుకున్నాను. ధర్మరాజ్ శెట్టి దర్శకత్వంలో వైఆర్ఎఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ సిరీస్ అక్టోబర్ 30న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. 1980ల నాటి నేపథ్యంలో మహిళల ఆధిపత్యం ఉండే పెర్నూరు అనే ఊహాత్మక రాజ్యం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇందులో నేను పోషించిన 'భవానీ' పాత్రకు, రాధికా ఆప్టే పోషించిన 'రుద్ర' పాత్రకు మధ్య సాగే ఆధిపత్య పోరు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

ప్రయోగాలు ఇష్టం: ప్రేక్షకుల అభిరుచులు మారుతున్న కొద్దీ నా సినిమాల ఎంపిక మారుతుందా? అంటే కచ్చితంగా చెప్పలేను. ఎందుకంటే, కొన్ని సినిమాలు కేవలం నా ఆత్మసంతృప్తి కోసం చేస్తాను. గత రెండు మూడేళ్లుగా కొన్ని కామెడీ సినిమాలు చేశాను. ఆ జోనర్ నాకు చాలా ఇష్టం. 'అక్క' లాంటి ఒక తీవ్రమైన, బరువైన పాత్ర చేసిన వెంటనే, ఒక కామెడీ సినిమా చేశాను. అది ఆ బరువైన ఎనర్జీని తగ్గించి, నన్ను నేను రిఫ్రెష్ చేసుకోవడానికి, తిరిగి నా సహజ సిద్ధమైన స్థితికి రావడానికి ఎంతో ఉపయోగపడింది. నటిగా నన్ను నేను ఒకే చట్రంలో బంధించుకోవాలని అనుకోవడం లేదు. అన్ని రకాల పాత్రలు చేస్తూ, కొత్త ప్రయోగాల ద్వారా నన్ను నేను ఒక నటిగా ఆవిష్కరించుకోవడమే నాకిష్టం. రిస్క్ తీసుకోవడం అంటే నాకు చాలా ఇష్టం. 'మహానటి' సినిమాకు ముందు నాపై చాలా విమర్శలు వచ్చేవి. నన్ను రకరకాల మాటలు అనేవారు. కానీ, నేను ఎప్పుడూ ట్రోల్స్‌కు స్పందించలేదు. సోషల్ మీడియాలో కూర్చుని ఎవరో అన్న మాటలకు వివరణ ఇచ్చుకునే, వారిని సరిదిద్దే రకంకాదు నేను. కొందరికి నేను నచ్చవచ్చు, ఇంకొందరికి నచ్చకపోవచ్చు. అది వ్యక్తిని బట్టి మారుతుంది. దాన్ని నేను అస్సలు పట్టించుకోను. నా మీద నాకు నమ్మకం ఉంచుకుని, నా పనిని నిజాయితీగా చేసుకుంటూ వెళ్లడమే నాకు తెలిసిన ఏకైక సూత్రం.




సాక్షి మాలిక్..

రోజూ వ్యాయామం ఆరోగ్యానికి మంచిదేనా?!







ఆరోగ్యంగా, ఉత్సాహంగా జీవించాలంటే రోజూ వ్యాయామం చేయడం ఎంతో అవసరం. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండటానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

నేటి బిజీ జీవితంలో ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. అందుకు రోజూ వ్యాయామం చేయడం మంచి అలవాటు. ఇది శరీరాన్ని దృఢంగా ఉంచడమే కాకుండా, మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. అందుకే.. రోజూ కనీసం కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఆనందంగా ఉండేలా చేస్తుంది

వ్యాయామం చేయడం వల్ల శరీరంలో సంతోషాన్ని కలిగించే హార్మోన్లు విడుదలవుతాయి. దీంతో మనసు ప్రశాంతంగా ఉండి, ఉత్సాహం పెరుగుతుంది.

బరువును నియంత్రిస్తుంది

రోజూ వ్యాయామం చేస్తే శరీరంలో ఉన్న అదనపు కేలరీలు ఖర్చవుతాయి. దీంతో బరువు నియంత్రణలో ఉండటమే కాకుండా, స్థూలకాయం సమస్య కూడా తగ్గుతుంది.

వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల గుండె జబ్బులు, మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. అలాగే కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి కూడా రక్షణ లభిస్తుంది.

మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది

ఒత్తిడి, ఆందోళనతో బాధపడుతున్నవారికి వ్యాయామం మంచి పరిష్కారం. రోజూ అరగంట నడక కూడా మనసుకు ప్రశాంతతను అందిస్తుంది.

శక్తిని పెంచుతుంది

వ్యాయామం కండరాలను బలపరచి శరీరానికి కావాల్సిన శక్తిని పెంచుతుంది. దీంతో రోజంతా చురుకుగా ఉండగలుగుతారు.

నిద్రను మెరుగుపరుస్తుంది

నిద్రలేమి సమస్యతో బాధపడేవారికి వ్యాయామం ఎంతో ఉపయోగకరం. ఇది త్వరగా నిద్రపోవడానికి సహాయపడుతుంది.

సానుకూల ఆలోచనలను పెంచుతుంది

రోజూ వ్యాయామం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా శక్తి మెరుగుపడి సానుకూల దృక్పథం పెరుగుతుంది. రోజూ కొద్దిసేపు వ్యాయామం చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలికి వ్యాయామం ఒక ముఖ్యమైన భాగం. కాబట్టి రోజువారీ జీవితంలో వ్యాయామాన్ని తప్పనిసరిగా భాగం చేసుకోవడం మంచిది.

ప్రజా చర్చ
తెలుగు దినపత్రిక
సమాజం • న్యాయం • అభివృద్ధి
ఎడిటర్ | మొహమ్మద్ అన్వర్

మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, రంగారెడ్డి
జిల్లా కేంద్రాల నుండి ప్రచురణ

రూ.1.13 కోట్లతో షాపూర్‌నగర్ అభివృద్ధి

సీసీ రోడ్లు, టాయిలెట్ల నిర్మాణం

-- పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ --





గాజులరామారం, నవంబర్ 23 (ప్రజా చర్చ): గాజులరామారం సర్కిల్ పరిధిలోని షాపూర్ నగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారు ఈరోజు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 1.13 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, టాయిలెట్ల నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూ షాపూర్ కమ్యూనిటీ హాల్ నుంచి మార్కెట్ వరకు రూ. 33 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం, రైతు బజార్ నుంచి కళావతి నగర్ వరకు రూ. 65 లక్షలతో నూతన సీసీ రోడ్ల నిర్మాణం, షాపూర్ మార్కెట్‌లోని పార్కు వద్ద రూ. 15 లక్షల వ్యయంతో ఆధునిక టాయిలెట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర సమస్యలు ఉన్నట్లయితే స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. షాపూర్ నగర్ మార్కెట్‌కు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో వ్యాపారులు, దుకాణ నిర్వాహకులు, కొనుగోలుదారులు వస్తుంటారని, మార్కెట్‌లో టాయిలెట్ల నిర్మాణం చేపట్టడం వల్ల వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు.





ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు గారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కూన రాఘవేందర్ గౌడ్, చౌడ శ్రీనివాస్, నాగిల శ్రీనివాస్, మక్బూల్, చిలుక శ్రీనివాస్, మైను, వైష్ణ రత్నం, శ్యామ్, షకీల్, చాకలి వెంకట్, నందన్ గౌడ్,ప్రభు, లక్ష్మి తదితరుల తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోజూవారి ఆహారంలో
చిరుధాన్యాలు?!





మీ రోజువారీ ఆహారంలో 47 శాతం చిరుధాన్యాలు కచ్చితంగా ఉండాలి. 17 శాతం –పప్పు దినుసులు, మాంసాహారం... 10 శాతం– పాల ఉత్పత్తులు ఉండేలా చూసుకోవాలి. రోజు మొత్తానికి 2000 కెలొరీలు తప్పనిసరిగా తీసుకోవాలి. గ్రాముల పరంగా చూసుకుటే... చిరుధాన్యాలు –270 గ్రా., పప్పు దినుసులు 90గ్రా, పాలు, పెరుగు –300 మి.లీ., కూరగాయలు – ఆకుకూరలు 350 గ్రా., డ్రైఫ్రూట్స్ – 20 గ్రా., నూనె – 27 గ్రా. అందేలా చూసుకోవాలి.

లాభాలేంటంటే.. జీవనశైలిలో చోటుచేసుకునే మార్పుల కారణంగా వచ్చే గుండె సంబంధ సమస్యలు, మధుమేహం లాంటి రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చు. పాల ఉత్పత్తుల్ని తగిన మోతాదులో తీసుకోవాలి. లేకపోతే రక్తపోటు వచ్చే ముప్పు ఉంది.

జాగ్రత్తలూ తీసుకోవాలి.. తీపి పదార్థాలు, శీతలపానీయాలు, నూనెలో వేయించినవి, ప్యాకింగ్ చేసిన ఆహార పదార్థాలకు సాధ్యమై నంత వరకు దూరంగా ఉండటమే మంచిది. వీటివల్ల మధు మేహం ముప్పు 30 శాతం వరకు పొంచి ఉంది. ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే సరిపోదు. కచ్చితంగా శారీరక వ్యాయామానికి రోజులో కనీసం అరగంట కేటాయించాలి.

Shaik Qubra Begum
Msc nutrition and dietitics

శ్రీ కైలాశేశ్వర స్వామి సన్నిధానంలో
రావుల శేషగిరి ప్రత్యేక పూజలు

గాజులరామారం, నవంబర్ 23 (ప్రజాచర్చ): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పవిత్ర కార్తీక సోమవారం సందర్భంగా, కైలాస్ హిల్స్‌లోని శ్రీ కైలాశేశ్వర స్వామి వారి సన్నిధానంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో–కన్వీనర్ మరియు గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, మురళీ కృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ పరమేశ్వరుని కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.



గాజులరామారంలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం

-- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం --



గాజులరామారం, నవంబర్ 23 (ప్రజా చర్చ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన లిఇందిరమ్మ కుటుంబ బీమా పథకం సందర్భంగా ఈరోజు గాజులరామారం ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా, లిసీనియర్ కాంగ్రెస్ నాయకులు డేగల సతీష్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కమిటీ సభ్యులు కలిసి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించే ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో





పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



Published by MOHAMMED ANWAR, PRINTED BY MOHAMMED RIYAZ ALI, Printed at 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 ,published at H.NO 32-251/D, SHAPOOR NAGAR, NEAR ANDHRA BANK, QUTUBULLAPUR, K.V RANGAREDDY, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500055. . Editor : MOHAMMED ANWAR PRGI Registration No. TELTEL/2017/71953